462) బౌళి

ప॥ అనలము సూర్యుడు నన్నిటందు వెలసినా। ఘనపవిత్రమైనట్టు ఘనుడే పో జ్ఞాని॥

చ॥ కాంచనము అంటువడిన గలదా అందు నింద్యము।పెంచు ముట్టంటువడిన బెక్కువదూష్యముగాక।
అంచల సుజ్ఞాని బాపమంటునా తా జేసినాను।పంచల నజ్ఞాని నైతే బైకొనీగాక॥

చ॥ యెఱుకగల నాలిక నింతైనా జిడ్డంటునా।యెఱుకలేనిచేత నింతా జిడ్డంటుగాక।
కఱతలయోగిని కర్మములివంటునా।చుఱచుఱ జడునైతే జుట్టుకొనుగాక॥

*****************************************************************************************************************************



*****************************************************************************************************************************

చ॥ తామెరపాకుల నీరు తగ నందు నంటునా।ఆమేర నెందైనాను నంటుగాక।
యీమేర శ్రీవేంకటేశునిదాసుడు భూమి।గామించి తా నుండినాను గడు మాయలంటునా॥